
# లవ్‌బర్డ్సు

-పగిడిపాల ఆంజనేయులు



-పగిడిపాల ఆంజనేయులు
తొర్రూర్, నవాబ్‌పేట్
వరంగల్-506 303.

'నేస్తం! నాకోసం ఓ కన్నీటి బొట్టు రాల్చవా? పదిలంగా దాచుకుంటాను'!

కాలిన గాయాల్లోంచి పుట్టుకొస్తోన్న భయం కరమైన మంటని కొసపంటి మధ్య బిగించి చివరి క్షణం వరకూ 'ఆమె' కోసం చూశాడతడు!

స్ట్రెచర్ గుమ్మాన్ని దాటి థియేటర్‌లోకి ప్రవేశిస్తుండగా అతడి తడిరెప్పలు వాలిపోయాయి! స్ట్రెచర్ ముందుక్కదిలింది!!

★ ★ ★

ఎక్కడ పుట్టిందో గానీ ఆ సెలయేరు మహా గంభీరంగా సాగిపోతోంది!

చెక్కవంతెన దాటుకుంటూ ఈవలివైపు కొస్తోన్న 'నిశాంత్' దభీల్మని చప్పుడు విన్పించడంతో అదిరిపడి వెనక్కి తిరిగి చూశాడు.

నీళ్ళు అల్లకల్లోలంగా కదుల్తున్నాయి!

ఎవరైఉంటారన్న మీమాంసతో నాలుగడుగులు ముందుకేశాడు. చుట్టుపక్కలంతా నిర్మానుష్యంగా... స్తబ్దంగా ఉంది.

ఆ తర్వాత కాస్సేపటికి అతడి గుండె వేగం పెంచేందుకా అన్నట్టు ఓ అమ్మాయి నీటి మీద వెల్లికితలా పడుకుని ఈదుతూ కన్పించింది.

'తెల్లటి కోలముఖం
పగడాల్లాంటి పెదాలూ
నునుపెక్కిన చెక్కిళ్ళూ...
ప్రశాంతంగా నవ్వుతోన్న కళ్ళూ..." గుండెలో చెలరేగిన భావోద్వేగంతో అరక్షణంపాటు కళ్ళు మూసుకున్నాడు నిశాంత్.

'ఆమె కురులు నీటి తాకిడికి అల్లల్లాడుతూ చీకటి రేకుల్లా కొట్టుకుంటున్నాయి! అపుడపుడూ తనువంతా నీటిలో ముంచినపుడు వక్షద్వయం మాత్రమే పైకి కన్పిస్తూ 'మధుకలశాలు మాత్రమే' వయసు వాగులో కొట్టుకుపోతోన్న భావాన్ని కలిగిస్తున్నాయి!!

"ఏయ్ మిస్టర్! ఏం చేస్తున్నావిక్కడ? స్నానం చేస్తోంటే కన్పించట్లేదూ"?

మృదువైన గొంతు దబాయించేసరికి రెప్పలు విప్పి చూశాడు నిశాంత్!

"సారీ అపరంజి గారూ!...."

"నాపేరు అవ్యక్త!" కోపంతో రుసరుసలాడింది.

"మీరు స్నానం చేస్తూ కన్పించారు కాబట్టే నేనిక్కడ్నుండి కదల్లేకపోయాను.. " మనస్సులోని మాట స్పష్టంగా చెప్పాడు.

"హౌ డేర్ యు టాక్ నాన్సెన్స్" కళ్ళు పెద్దవి చేసి చేయెత్తింది.

ఎత్తిన చేతిని పైనే ఆపేసి.

"ఆ కొండ చూడండి"అన్నాడు.

పచ్చటి పచ్చిక బయళ్ళతో మలిసంజ వెలుగులో మనోహరంగా ఉందక్కడి వాతావరణం.

"అక్కడున్న చెట్టూ చేమా అన్నీ చూడండి" అన్నాడు చిర్నవ్వుతో.

"ఏం ఎందుకు"? బింకం ధ్వనించింది.

"అవి చూడ్డానికి ఏ ధైర్యం కావాలో... తెలుసుకుందామని"

ఆమె చేతిని వదిలేసి 'శ్రీ మన్నారాయణపురం' ఊరువైపు కదిలాడు నిశాంత్.

అలా వెళ్తోన్న అతడి వైపు వింతగా చూస్తూ నవ్వుకోకుండా ఉండలేకపోయింది అవ్యక్త.

మరో పావుగంట తర్వాత ఊళ్ళోకి వెళ్ళిన నిశాంత్ అద్దె ఇంటి కోసం ఊరంతా గాలించాడు. ఫలితం శూన్యమైంది. టౌన్లో ఇల్లు దొరక్క ఇక్కడి కొస్తే... ఇక్కడా అలాగే కావటంతో నిస్పృహాయంగా తిరుగు ముఖం పట్టాడు.

యధాలాపంగా నడుస్తోన్న నిశాంత్ దృష్టి దూరంగా ఒంటరిగా ఉన్న ఇంటి మీదికి మళ్ళింది. ఎక్కడో ఆశ మిణుకు మిణుకు మంటూండగా ఆ వైపుకు కదిలాడు.

'ఈ ప్రపంచంలో బాచిలర్స్ చేసుకున్న పాపమేవిటో' అనుకుంటూ చెక్కగేటుని ముందుకితోశాడు.

ఆ అలికిడికి వేప చెట్టు మీద హాయిగా నిద్రిస్తోన్న పావురాళ్ళు రెక్కలు టపటప లాడిస్తూ లేచాయి!

ఎత్తైన ప్రహారి గోడమీంచి ఉప్పొంగిన మట్టి జలజలా రాలిపడింది. కాస్సేపటికి ఇంటి ముందు లైటు వెలిగింది.

"ఎవరూ?" అన్న పిలుపు, ఆ తర్వాత కళ్ళజోడు సర్దుకుంటూ పురుషోత్తమ శాస్త్రి బయటకొచ్చారు.

"నమస్కారమండీ" అంటూ తనొచ్చిన విషయాన్ని బెదురుతూ చెప్పాడు నిశాంత్. అతడివైపు ఎగాదిగా చూసిన శాస్త్రి తల పంకిస్తూ కూర్చోమని అరుగు చూపించారు.

"ఫర్లేదండీ మీరు గది చూపిస్తే..." సణుగుతూ బ్యాగు భుజం మార్చుకున్నాడు.



## తెరపై అమితాబ్ కొడుకు?

హీరోల కొడుకులు హీరోలుగా తెరపై కనిపించడం మొదలై చాలాకాలం అవుతోంది.

తాజాగా వినోద్‌ఖన్నా కొడుకు అక్షయ్ ఖన్నా కూడా హీరోగా మారుతున్నాడు. ఈ జాబితాలోకి అమితాబ్ కొడుకు కూడా చేరవచ్చనేది లేటెస్ట్ న్యూస్.

అమితాబ్ కొడుకు 'అభిషేక్' తరచూ సినిమా ఫంక్షన్‌లలో, పార్టీలలో దర్శనమిస్తూ నలుగురితోనూ కలుస్తుండటాన్ని బట్టి చూస్తే అతని చిత్రరంగ ప్రవేశం మరెంతో దూరంలో లేదని చెప్పొచ్చనేది బాలీవుడ్ జనాల ఉవాచ!

-మౌర్య

---

"ఒక్కడివేనా"? నిదానంగా అడిగారు.

చెప్పాడు.

"ఏం చేస్తూంటావ్?"

అదీ చెప్పేశాడు.

"బాబూ! శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నందుకు ఊరంతా కలిసి నాకీ ఇల్లు కట్టించి ఇచ్చారు. దీన్ని నా అవసరాలకి వాడుకోవడమే తప్ప, ఇంత వరకూ ఎవ్వరికీ ఇవ్వలేదు అందుకనీ..."

'గది అద్దెకివ్వనని నిస్సంకోచంగా ఓ మాట తెగేసి చెప్పక ఇదంతా ఎందుకు చెబుతున్నట్టా ఈయన గారు'

ఉక్రోషాన్నణుచుకుంటూ నిస్సహాయంగా వెనుదిరుగతొండగా సన్నగా విన్పించిన అందెల రవళికి తలతిప్పి చూశాడు.

ఎదురుగా కన్పించిన వ్యక్తిని చూడగానే ఒక్కసారిగా ఎలర్టయిపోయాడతను.

"హలో అపరంజి.. సారీ అవ్యక్త గారూ!" కేకేసినంత పనిచేసి నాలిక్కర్చుకున్నాడు.

"హలో" కోపాన్ని మింగి విష్ చేసిన ఆమె స్వరంలో కసి ధ్వనించింది.

"అమ్మాయ్! ఇతడింతకుముందే పరిచయమా?"

భుజాల చుట్టూ శాలువా నిండుగా సర్దుకుంటూ ఆశ్చర్యంగా అడిగారు శాస్త్రిగారు.

తేలు కుట్టిన దొంగలా ముఖం పెట్టి 'ఎరక్కపోయి ఇరుక్కున్నానో భగవంతుడా' అనుకుంటూ..

"బియ్యేలో క్లాస్‌మేట్ నాన్నా"

నోటికొచ్చిన అబద్ధాన్ని చెప్పేసి, 'క్షమించండి నాన్నా' అన్నట్టుగా బేలగా చూసిందామె.

అవ్యక్తకి కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పాడు నిశాంత్.

"బాబూ! నీపేరు"

"నిశాంతండి"

"అమ్మాయ్! కాఫీ తీసుకురా"

అతడి వంక కోపంగా చూసి లోపలికెళ్ళిపోయింది.

'నిన్ను చూస్తూ యుగాలైనా క్షణాల్లా గడిపేస్తాను నేస్తం' అన్నట్టుగా కూర్చున్నాడు నిశాంత్.

పురుషోత్తమ శాస్త్రి బలవంతం చేయడంతో రాత్రికి అక్కడే ఉండిపోక తప్పలేదతడికి. ప్రతి క్షణం కంటకప్రాయంగా భరింపరానిదిగా అన్పించింది అవ్యక్తకు.

"బాబూ! నువ్వు మా అమ్మాయి క్లాస్‌మేట్‌వనీ బుద్ధిమంతుడ్లా ఉన్నావనీ నీకు గది అద్దెకిస్తున్నానోయ్' చివరికి తేల్చేసారాయన.

ఎగిరిగంతేయాలని నిశాంతను కుంటే.

మిన్ను విరిగి మీద పడ్డటన్పించిందామెకు.

అతడికి అన్నం వడ్డిస్తూ ముభావంగా ఉన్న అవ్యక్త నుద్దేశించి అన్నాడు...

"మిమ్మల్ని చూసిన క్షణం నుంచీ ఇంకా ఇంకా చూడాలన్పిస్తూనే ఉంది ఎపుడో చిన్నపుడు బుడి బుడి అడుగుల వయసులో అమ్మచేతి ముద్ద తినాన్నను. మళ్ళీ ఇన్నాళ్ళకి మీ చేతి ముద్ద తింటున్నాను"

అతడి కళ్ళల్లోంచి టప్పుమని రెండు కన్నీటి బొట్లు రాలి ఆమె మనస్సును స్పృశించాయి!!!

'ఈ ప్రపంచంలో స్త్రీ హృదయాన్ని మించిన ఓదార్పు ఉంటుందా?'

అందుకే అతడు అవ్యక్తకు మరింత చేరువయిపోయాడు.

★ ★ ★

ఆకాశం నిండా అలుముకున్న కారుమబ్బులు ఇప్పుడో ఇంకాస్సేపటికో అన్నట్టుగా వర్షించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

"నిశాంత్! వర్షం వచ్చేట్టుగా ఉంది" భయంగా చెప్పింది అవ్యక్త.

"రేపు పోటీ ఎన్ని గంటలకు?"

బైక్ వేగం పెంచేస్తూ అడిగాడు. చుట్టు పక్కల దరిదాపుల్లో ఒక్క చెట్టు కూడా కన్పించట్లేదు.

ఆకాశం మెరుపులు కురిపిస్తోంది.

"ఉదయం ఏడింటికి"

"అవ్యక్తా! పోటీల్లో ఏ ముగ్గేస్తావ్?"

తాత్కాలికంగా ఆమెను వర్షం ధ్యాస నుంచి మరిపించేందుకు అడిగాడు.

"ప్రేమ!"

"ప్రేమ ముగ్గా? అదెలా?"

"హృదయంలో విశ్వాన్ని బంధిస్తాను"

"ఓహో 'యూనివర్సల్' లవ్‌ని క్రియేట్ చేస్తావా?" అతడంత తేలిగ్గా చెబుతోంటే చిరుకోపంగా చూసింది.

చిరుజల్లు మొదలయ్యింది!

"నిశీ! ఓ మాట చెప్పనా?"

"ఊఁ"

"మనం చూసే వస్తువు ఏదీ శాశ్వతం కాదు వాటి వెనుక ఉండే భావమే శాశ్వతం' ఈ మాట ఎవరన్నారో చెప్పు చూద్దాం" అడిగిందామె.

"సోక్రటీస్" చెప్పాడు.

"అందుకే మనం శాశ్వతం కాకపోయినా మనప్రేమ శాశ్వతం కావాలని నిరూపించేందుకే ఆ ముగ్గును ఎంచుకున్నాను" సంతోషంగా చెప్పింది.

"మార్వలెస్" జల్లు అధికం కావడంతో బైక్ ఓచోట ఆపేసి, చుట్టూ చూశాడు.

దూరంగా చేలో 'చొప్పజొన్నలు' కన్పించాయి. గబగబా అక్కడికి పరుగెత్తుకెళ్ళి కొన్ని 'చొప్పకట్టలు' తీసుకొచ్చి గుడిసెలా పేర్చాడు.

అతడి ఐడియాకు ముచ్చటపడింది అవ్యక్త.

"అవ్యక్తా!"

"ఊఁ"

"ఓ కథ చెప్పనా?"

"చెప్పు"

ఇరుకైన పొదరింట్లో ఇద్దరు ఒకరికొకరు కర్చుకుని కూర్చున్నారు. వర్షం ధారల్ని అరచేతిలో ఆపాలని ప్రయత్నిస్తోంది అవ్యక్త. అప్పటికే ఇద్దరూ తడిసి పోయారు.

"ఒకసారి సరస్వతి సాహితీ సన్మానానికెళ్ళిందట. ఏమీ తోచని బ్రహ్మదేవుడు పాలసముద్రం కడ కొచ్చాట్ట'

"ఎందుకూ?"

"విరహతాపంతో...."

"ఛీ మీ మగబుద్ధే అంత" మురిపెంగా మందలించింది.

"కానీ పాపం! ఆ పాల సముద్రం కూడా కెరటాలై ఉప్పొంగుతోందిట. కసిగా ఓ కెరటాన్ని బంధించి... దాని మీదికి జాలువారుతోన్న చంద్రకిరణాలతో సహా ఓ అపురూపమైన బొమ్మ గీశాట్ట బ్రహ్మ.. అతడి విరహం చల్లారక ఆ బొమ్మ నడుముని పిడికిట్లో బంధించి ప్రాణం పోసి భూమ్మీది కొదిలాట్ట.. అందుకే విరహమే.. మూర్తీ భవించినట్టుగా ఉందిట ఆ అపరంజి... కాదు కాదు ఈ అవ్యక్త"

అమాయకంగా చెబుతోన్న అతడి తేనెకళ్ళల్లోకి చూస్తూ "నిజంగానా?" అమాయకంగా అడిగింది.

"ప్రామిస్" చిన్న పిల్లాడ్లా అతడు ఒట్టు పెట్టుకున్నాడు.

"ఛ ఊర్కోండి" మొట్టికాయ వేసింది.

వర్షం ఉధృతమైందప్పటికి.

నిశాంత్‌లో తీవ్రమైన ఘర్షణ మొదలయ్యింది?

"ఏయ్ పిల్లా!"

"ఏంటి పిల్లడా?"

"ఎలా ఉంది"

"చాలా బావుంది"

"ఏం బాగో పొదరిల్లంతా వెలవెలాబోతోంది" పెదాలు చప్పరించేశాడు.

'ఎందుకో' అతడి వైపు చూసింది.

కానీ ఆమె స్పర్శ అతడిలో అగ్గిలా రాజుకుందప్పటికే.

'అవ్యక్తా!' నేను నిగ్రహం కోల్పోతున్నాను క్షంతవ్యుడ్ని' అనుకుంటూ ఆమెని నిలువునా కమ్ముకున్నాడు నిశాంత్.

"నిశీ! ప్లీజ్ వదులు మన ప్రేమని అపవిత్రం చేయొద్దు నీకు దణ్ణం పెడ్తాను. దయచేసి నా మాట విను! నిశాంత్ నేను నీ దాన్ని కాదా?... ఎందుకిలా... నైతికంగా... దిగ..జా..రి..పో..తున్నావ్ నిశాంత్" దుఃఖంతో ఆమె గొంతు జీరపోయింది.

"అవ్యక్తా! ఏదో ఒకరోజు మనమిలా ఏకం కావల్సిందేగా ఈ జడివానా ఈ పొదరిల్లూ మళ్ళీ వస్తాయా చెప్పు? అందుకని"

"నిశాంత్ వదులు" ఆమె గింజుకుంటోంటే పొదరిల్లు కదిలిపోయింది.

అతడి బలం ముందూ బలమైన కాంక్ష ముందూ నిస్సహాయంగా... అసంకల్పితంగా సహకరించింది!!

వర్షం వెలిసిపోతుండగా 'ఛాప్ప' కట్టెలతో పేర్చిన పొదరిల్లూ కూలిపోయింది.

"నిశాంత్! ఐ హేట్ యూ నిశాంత్... ఐ హేట్ యూ" దిక్కులు పిక్కటిల్లేలా ఆవేశంతో గొంతు పగిలేలా గర్జించింది!

"నా..ఆ..త్మ నిండా నిన్నే నింపుకునీ...అయ్యో.. నువ్వింత నీచానికి...పాల్పడ్తావని కలలో కూడా ఊహించుకోలేదు."

ముఖాన్ని అరచేతుల్లో దాచుకుంటూ దుఃఖంతో బావురు మంది అవ్యక్త.

సరిగ్గా ఆ క్షణంలోనే అతడిలో 'అపరాధభావం' పెల్లుబుకింది.

★ ★ ★

"నిశాంత్!నౌ యు ఆర్ ఆల్‌రైట్ ఈరోజే నిన్ను డిశ్చార్జ్ చేస్తున్నాం!"

"డాక్టర్! నా కోసం ఎవరైనా వచ్చారా?"

"నో ఎవరూ రాలేదే?"

కనుకొలుకుల్లో నిలిచిన కన్నీటిని ఎవరికీ కన్పించకుండా తుడుచుకుని హాస్పిటల్‌లోంచి ఒంటరిగా బయటకెళ్ళాడు.

మళ్ళీ జీవితపుటెడారిలో పయనం మొదలయింది?

సరాసరి స్టేషన్ కొచ్చి రైలెక్కాడు. అదెక్కడికెళ్తుందో తెలీదు.. తనెక్కడికెళ్ళాలో తెలీదు.. అస్థిత్వం కోల్పోయిన వ్యక్తిలా.. సజీవ ప్రేతం లా...

శూన్యంలోకి చూస్తూ... ట్రయిన్ నెమ్మదిగా కదిలింది. అదిగో సరిగ్గా అపుడు.

"నిశాంత్!!' ఆ పిలుపు అతడిలో పునర్జీవం పోసింది! ఎదురుగా 'అవ్యక్త.' పరిసరాలన్నీ మరిచి గభాల్న దూకేశాడు!!

కడలి తరంగం తటీల్ముని ఒడ్డుకు తాకినట్టుగా ఒక ఆనంద భాష్పం సాక్షిగా అతణ్ణి నిలువునా తాకింది అవ్యక్త!! ★

## సలహా

డాక్టర్‌ని అడిగాడు రాజు.

"రేపు వచ్చేటపుడు మీరు రాసిన ఈ మందుల చీటి తెమ్మంటున్నారు... ఎందుకు డాక్టర్"

'నీకు తగ్గితే...అవే మందులు నేనూ వాడదామని'

-కె.వి.మధుసూదనరావు, కాకినాడ.

